# జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం..

**1008 కళాశాలతో అమ్మవారికి అభిషేకం.. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు**

**అలంపూరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** అష్టాదశ శక్తిపీఠాల్లో ఐదో శక్తిపీఠంగా విరాజిల్లుతున్న గద్వాల జిల్లా అలంపూరు లోని జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం వసంత పంచమి పురస్కరించుకుని అమ్మవారు నిజరూప దర్శనమిచ్చారు. ఉదయం 9 గంటలకు జోగులాంబ అమ్మవారి ఆలయంలోని యాగశాల నందు హోమములు అనంతరం మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన సహస్ర ఘట్టాలకు పూజలు చేసిన భక్తులు వాటిని శిరస్సును ధరించి అమ్మవారిని అభిషేకించారు. 5 రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో చండి హోమాలకు పూర్ణాహుతి సమర్పించారు. ఆ తర్వాత అమ్మవారి మూలవిరాట్‌ను పంచామృతాభిషేకంతో అభిషేకించారు. 1008 కలశాలతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు.


అమ్మవారి నిజరూప దర్శనం

**హోరెత్తిన అమ్మవారి నినాదాలు..భక్తితో పరవశించిన మహిళలు..**

జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం ఆరంభం కావడంతో ఒక్కసారి జోగులాంబ దేవి అమ్మవారి భక్తులు భక్తి పారవశ్యంతో నినాదాలు చేశారు. భక్తులతో క్యూలైన్లు ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు కళాశాలు శిరస్సున ధరించి అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపులో భాగంగా సాయంత్రం జోగు లాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు శాంతి కళ్యాణోత్సవాన్ని ఉత్సవ మూర్తులకు శాంతి కళ్యాణోత్సవాన్ని వేద మంత్రాలతో నిర్వహించారు. ఈ శాంతి కళ్యాణంను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వీక్షించారు. జడ్పీచైర్ పర్సన్ సరిత, ఎమ్మెల్యే విజయుడు , బిజెపి రాష్ట్రప్రధాన కార్యదర్శి నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి బంగారు శృతి, అమ్మవారిని దర్శించుకున్నారు.


కలశాలతో అమ్మవారి దర్శనానికి వెళ్తున్న జడ్పీచైర్మన్ సరిత



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బీజెపి నాయకురాలు బంగారు శృతి

## జోగులాంబ గద్వాల్ జిల్లాలో 12 మంది ఎంపిడిఓలు బదిలీ

**ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ సంతోష్**

**గద్వాల్ ప్రతినిధి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలోని 12 మండలాలకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ సంతోష్ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. గద్వాల మండలంకు కే.ఉమాదేవి, గట్టు మండలంకు చెన్నయ్య, మల్దకల్ మండలానికి హరికృష్ణ, కేటిదొడ్డి మండలానికి నాయక్, ధరూర్ మండలంకు మంజుల, అలంపూర్, ఉండవెల్లి మండలాలకు అబ్దుల్ జబ్బార్ , ఐజ, మండలానికి వెంకటయ్య, మనోపాడు మండలానికి ఆంజనేయులు, రాజోలి, వడ్డేపల్లి, మండలాలకు రమేష్ కుమార్, ఇటిక్యాల మండలానికి అజహర్ మోహియుద్దీన్, లను నియమిస్తూ కలెక్టర్ సంతోష్ బదిలీ ఉత్తర్వులు ఇచ్చారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# మామూళ్లు.. మామూలే..!

**ఎక్సైజ్ శాఖలో వసూళ్ల పర్వం కొనసాగుతున్నది. ఒక్కో వైన్ షాపు నుంచి నెల నెలా రూ.20వేల వరకు వసూలు చేయడం షరా మాములే. అయితే మండలాల్లో సిండికేట్ అయి ఎమ్మార్పీ ధర కంటే అధికంగా అమ్మితే ఒక్కో వైన్‌స నుంచి రూ.60వేలకు వసూలు చేయడం గమనార్హం. అయితే ఎమ్మార్పీ అమ్మినా ఎందుకు మాముళ్లు చెల్లించాలంటే నిబంధనల పేరుతో ఎక్కడ ఇబ్బంది పడుతాకరి భయపడి నెల పైకం చెల్లించుకుంటున్నారు. ఇదంతా ఎక్సైజ్ జిల్లా ఉన్నతాధాకారులకు, ఈఎస్, డీసీకి తెలియదా అంటే..అన్నీ తెలిసే మాముళ్ల పర్వం కొనసాగుతున్నది. ఎవరి లెక్క వారికి ముట్టజెబుతారు. ఎక్సైజ్ శాఖకు ఒక్కో షాపు నుంచి స్టేషన్, సర్కిల్ వారీగా మాముళ్లు అందుతున్నట్లు సమాచారం.**

*మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :*





**ఎవరి లెక్క వారికి..**

ఎక్సైజ్ శాఖలో మాముళ్లు షరా మాములే అంటున్నారు వైన్ షాపు నిర్వాహకులు. ఎమ్మార్పీ అమ్మితే ఒక లెక్క, ఆన్ ఫైవ్ అంతకంటే ఎక్కువ అంటే మరో లెక్క. ఇలా ప్రతి షాపు నుంచి ప్రతి నెలా డబ్బులు అందుతూనే ఉంటాయని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అయితే ఎమ్మార్పీ అమ్మే దుకాణాల నుంచి రూ.20వేలు, ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయిస్తే రూ.70వేల వరకు ఒక్కో షాపు నుంచి ముట్టజెప్పాల్సిందే. అయితే ఎక్సైజ్ అధికారులకు ఇచ్చే మాముళ్ల దుకాణాల నిర్వాహకులు మందుబాబుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువగా అమ్మి జేబులు నింపుకుంటున్నారు. బాటిల్‌పై రూ.5 నుంచి 10, 15 ఇలా వసూలు చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, డీసీ, ఈఎస్, ఏఈఎస్, సీఐ, ఎస్సై,సిబ్బంది ఇలా ఎవరి స్థాయి తగ్గట్లు వారికి నెల మాముళ్లు అందజేయడం గమనార్హం. సీఐకి రూ.6వేలు, ఎస్సైకి రూ.5వేలు, సాఫ్ట్‌కు రూ.5వేలు, స్పెషల్ పార్టీకి రూ.10నుంచి రూ.15వేల వరకు మాముళ్లు అందుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**జడ్చర్లలో బెల్టు షాపుల బంద్ అయ్యేనా..**

జడ్చరల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఒక అడుగు ముందుకేసి బెల్టు షాపులు ఫిబ్రవరి 1నుంచి వందశాతం మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులను కూడా ఆదేశించారు. ఎక్కడైనా బెల్టు దుకాణాలు నిర్వహించినా, మద్యం అక్రమంగా విక్రయించినా తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బెల్టు షాపుల వివరాలు తెలిపిన వారికి రూ.10వేలు నజరానా కూడా ఇస్తానని ప్రకటించారు. అయితే బెల్టు దుకాణాలను వంద శాతం బంద్ చేయడంతో విఫలం అయ్యారని చెప్పవచ్చు. ఆగమేఘాల మీద ప్రణాళిక లేకుండా బెల్టు దుకాణాలు బంద్ చేయాలని నిర్ణయించడంతో మందుబాబులు జీర్ణించుకోలేకపోతున్నారు. అయితే ప్రకటించిన అనంతరం ఎక్కడ కూడా అమలుకు సబంధించి చర్యలు తీసుకున్నట్లు కనిపడంలేదు. అధికారులు సైతం ఎక్కడా స్పెషల్ డ్రైవ్ లాంటి కార్యాచరణ చేపట్టలేదు. కొన్ని గ్రామాల్లో స్వచ్ఛందంగా బంద్ చేసినా మరి కొన్ని గ్రామాల్లో మందుబాబులకు ఇబ్బందులు తట్టుకోలేక కల్తీ కల్లుకు అలవాటు పడుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఏది ఏమైనా మహిళలు మాత్రం ఎమ్మెల్యే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలుస్తున్నది. ఎక్సైజ్, పోలీస శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో బెల్టు షాపుల నిర్వాహకులు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. అధిక ధరలకు, వేలాపాలా లేకుండా మద్యం విక్రయిస్తుండడంతో పల్లెలు మద్యం మత్తులో తూగుతున్నాయి. గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ దుకాణాలు నడుస్తున్నప్పటికీ అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ షాపుల్లో దొరకని మద్యం బెల్టు షాపుల్లో దొరుకుతుందంటే ఆశ్చర్య పోవడానికి వీలులేదు. కొన్ని రకాల బ్రాండ్లు మద్యం దుకాణల్లో విక్రయించరు. కానీ బెల్టు షాపుల్లో మాత్రం సదరు బ్రాండ్లు అందుబాటులో ఉంటాయి. అయితే వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రణాళిక ప్రకారమే అధిక సేల్స్ ఉన్న కొన్ని రకాల బ్రాండ్లు కేవలం బెల్టు దుకాణాల్లో మాత్రమే దొరుకుతాయి. అలా కొన్ని ప్రాంతాల్లో సిండికేట్ అయి విక్రయాలు జరుపుతూ మందుబాబుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు.

| డివిజన్ | వైన్స్‌షాపులు |
|---|---|
| మహబూబ్‌నగర్(నారాయణపేట) | 90 |
| నాగర్‌కర్నూల్ | 67 |
| వనపర్తి | 37 |
| జోగులాంబ గద్వాల | 36 |
| మొత్తం | 230 |



# నడిరోడ్డుపై రైతన్న రోధన...

- గిట్టుబాటు ధర కల్పించాలంటూ మరోసారి రోడెక్కిన అన్నదాత...
- రూ.6 నుంచి రూ.4వేలకు పడిపోయిన వేరుశనగ ధరలు...
- టెండర్ దారుల నిర్వాహకమే రైతన్న పాలిట శాపంగా మారిందా.!


లింగాల చౌరస్తాలో ధర్నా చేస్తున్న రైతులు

**అచ్చంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**ఎన్నో ఆశలతో ఇంటిల్లిపాది వ్యవసాయాన్నే సాగుచేస్తూ జీవనం కొనసాగిస్తూ పండిన పంటకు గిట్టుబాటు ధర కలిసి వస్తే చేసిన అప్పులు తీరి ప్రశాంతంగా గడుపుదామనుకున్న రైతన్నకు దళారులు, టెండర్ నిర్వాహకులు చేస్తున్న మోసాలకు బలి కాక తప్పడం లేదు. కాయ కష్టం చేసి చెమటోడ్చి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రతి గింజను కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వ హామీలను దళారులు అధికారులతో కుమ్మక్కై రైతన్న నోట్లో మట్టి కొడుతున్న వైనం చోటు చేసుకుంటుంది. మార్కెట్‌లో ప్రతి వస్తువుకు ఒక ధరను నిర్ణయించి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు కానీ కేవలం రైతన్న పండించిన పంటకు మాత్రమే రైతు ధర నిర్ణయించలేకపోతూ దళారులు, టెండర్‌దారులు నిర్ణయించిన ధరలకే విక్రయించాలంటూ సూచించడంతో చేసిన అప్పులు కూడా తీరవని రైతన్నలు రోడ్డెక్కాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. అచ్చంపేట మార్కెట్ యార్డ్‌కు ప్రతినిత్యం వందలాది లారీలు, ట్రాక్టర్ల ద్వారా వేరుశనగ రైతులు పండించిన పంటను విక్రయించడానికి మార్కెట్‌కు తరలిస్తున్నారు. మార్కెట్ యార్డ్‌లో టెండర్‌దారులు, దళారులు, అధికారులు కుమ్మక్కై రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా తమ ఇష్టానుసారంగా ధరలను నిర్ణయించడంతో రైతన్నలు ఆవేదనతో మా పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న కూడా అన్నదాత ఆవేదన అధికారులకు కనిపించడం లేదని, రైతన్నలు రోడ్డెక్కి ధర్నా, నిరసన కార్యక్రమాలుచేపట్టారు. అచ్చంపేట పట్టణంలోని లింగాల చౌరస్తాలోని అంబేద్కర్ కూడలిలో పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. మంగళవారం వరకు క్వింటాల్‌కు రూ.6వేలు పలికిన వేరుశనగ పంట బుధవారం రూ.4వేలకు క్వింటాల్‌కు ధరను నిర్ణయించడంతో ఒక్కసారిగా రైతన్న గుండె బరువెక్కి ఊపిరాడక లబోదిబోమంటూ రోధనలో పడ్డారు. రైతన్న ఏం పాపం చేశాడంటూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతన్న పొట్ట కొడుతూ దళారులు అందిన కాడికి దోచుకుంటూ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని, రైతన్నలు మాత్రం వ్యవసాయ సాగు కోసం ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో వ్యాపారస్థులు నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రైతులు పండించిన పంటలకు మాత్రం రైతే ధర ఎందుకు నిర్ణయించలేకపోతున్నాడని వాపోతున్నారు. ఎక్కడ చూసిన రైతన్న మోసపోతున్నారే తప్ప రైతు చేతిలో ఏ ఒక్కరు కూడా మోసపోయిన దాఖలాలు లేవని బరువెక్కిన గుండెతో ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. లింగాల చౌరస్తాలో చేపట్టిన ధర్నాను విరమింపజేసేందుకు స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి మళ్లీ టెండర్లు నిర్వహించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమింపజేశారు.


ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడుతున్న పోలీసులు


మార్కెట్‌లో నిలువ ఉన్న వేరుశనగ

## ఈనెల 18న ముఖ్యమంత్రి రాష్ట్ర పర్యటన పటిష్ట ఏర్పాట్లు చేయాలన్న జిల్లా కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం కోస్గి పట్టణంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ యోగేష్ గౌతం, అదనపు కలెక్టర్ అశోక కుమార్‌లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటనపై స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫౌండేషన్, లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్‌లలో ప్రోగ్రాం ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్, పార్కింగ్ బారికేడ్లు, ఫౌండేషన్, స్టాల్స్, ఎగ్జిబిషన్, స్టేజీ, వివిఐపి, ఫుడ్ అరేంజ్‌మెంట్స్ తదితర ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు. నిర్వహించే భారీ బహిరంగ సభకు కావలసిన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సర్వే ఒనబర్‌లో 1737లో 16 ఎకరాల 34 గుంటల స్థలాన్ని ఇంజనీరింగ్ కళాశాల భూమిని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

# అడుగంటిన జూరాల జలాశయం..

**ధరూర్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జురాల ప్రాజెక్టుకు వర్షాలు లేక ప్రాజెక్టులు వెలవెలబోతున్నాయి. కుంటలు, చెరువులు ఎండిపోవడంతో భూగర్భ జలాలు అందనంత లోతుగా వెళ్లిపోతున్నాయి. సాగుకు నిరందక అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ఎండతాపంతో త్రాగునీటి కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. గత ఏడాది వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టులు, రిజర్వాయర్‌లు, చెరువులు, కుంటలలో నీటి మట్టాలు గణనీయంగా పడిపోయాయి. దీంతో సాగు, త్రాగునీటి కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయిని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి సాగు, తాగునీరు అందించే వారు. మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల్లో వర్షాలు పడితే అలమట్టి, నారాయణపూర్ జలాశయాలు నిండి అక్కడి నుంచి జూరాల ప్రాజెక్టుకు వరద నీరు చేరేది. గత ఏడాది వరద నీటి జాడ లేక పోవడంతో కృష్ణానది బక్కచిక్కిపోయి జలాశయాల్లో నీటి మట్టాలు గణనీయంగా పడిపోయాయి. గత ఏడాది జూరాల ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురవకపోడంతో జూరాలకి ఇన్‌ఫ్లో లేకపోవడంతో నీటిమట్టం తగ్గిపోయింది. జూరాలపై కోయిల్‌సాగర్, నెటెంపాడు , భీమా ప్రాజెక్టులు ఆధారపడి ఉన్నాయి. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో 9.657 టీఎంసీలకు గాను 2.084 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. గత సంవత్సరం 2023 జులైలో ముంచెత్తిన కృష్ణనది ప్రస్తుతం మూగబోయింది. 2002 నుండి 2016 వరకు కృష్ణ పరివాహక ప్రాంతంలో కరువు పరిస్థితి నెలకొనడంతో పంటల దిగుబడి తగ్గడంతో పాటుగా రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రస్తుతం అదే పరిస్థితి పునారవృతం అయ్యింది. ఎండాకాలం సీజన్ ప్రారంభమైనప్పటికి మండుతున్న ఎండలతో నీటి ఆవిరి పెరిగి, జలాశయాల్లో నీరు అడుగంటుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థితి ఇలానే కొనసాగితే రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు ఎగువ ప్రాంతాల్లో కురిస్తే తప్ప వరకు మంచి నీటికి కటకట తప్పదు. అయితే తాగునీటి అవసరాల కోసం కర్నాటకలోని ఆల్మట్టి నుండి 15 టీఎంసీల నీటిని రాష్ట్రనికి తరలించేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నప్పటికి సాగుభూములను కాపాడే ప్రయత్నం ఎలా చేస్తుందో ప్రశ్నార్థకమైంది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న మహబూబ్‌నగర్ జిల్లాలో నీటి ఎద్దడితో కరువు పరిస్థితులు నెలకొంటున్నాయి.


నీటిమట్టం తగ్గి వెలవెల బోతున్న జూరాల

**క్రాప్ హాలీడే...** గత ఏడాది ఊహించినంత వర్షాలు కురవకపోవడంతో కృష్ణనది మీద ఆధారపడి ఉన్న జూరాల ప్రాజెక్టులోకి నీటి మట్టం పెరగలేదు. జూరాల నీటి మట్టం గణనీయంగా పడిపోతున్న నేపథ్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధికారులు ముందస్తుగానే క్రాప్ హాలిడే ప్రకటించారు. జూరాలలో నీటి నిల్వలను దృష్టిలో పెట్టుకుని జూరాల కుడి కాలువ, ఎడమ కాలువల ద్వారా వారబందీ విధించి త్రాగు, సాగుకు నీరందిస్తున్నారు. జూరాల మీద ఆధారపడిన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ర్యాలంపాడు రిజార్వాయర్‌ల ద్వారా సాగునీరు నిలిపివేశారు. ర్యాలంపాడు గూడెందొడ్డి రిజర్వాయర్‌ల నుండి రెండో పంటకు సాగునీరు విడుదల నిలిపివేయడంతో రైతులు యాసంగి పంటలకు వేయడానికి ముందుకు రాలేదు. బోర్లు, బావులు ఉన్న రైతులు మాత్రమే వరి పంటలు, ఆరుతడి పంటలు సాగు చేస్తున్నారు.

అడుగంటుతున్న భూగర్భజలాలు ఉమ్మడి జిల్లాలో గత ఏడాది వర్షాలు కురవక, జూరాల జలాశయంలో నీటి నిల్వలు తగ్గడం, చెరువులు, కుంటల్లోను నీటి మట్టాలు తగ్గడంతో పాటు జిల్లాలో కొన్ని చోట్ల బోరు బావుల్లో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. ఎండల తీవ్రత పెరగకముందే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాదితో పోల్చుకుంటే భూగర్భజలాలు భారీగానే పతనమయ్యాయి. ఎండుతున్న పంటలు వర్షాకాలంలో సాగుకు ఎలాంటి ఇబ్బందులు లేనప్పటికి ఎండాకాలం నీటి ఎద్దడి అన్నదాతలను తీవ్రంగా వేధిస్తోంది. నిరంతరంగా బోరుబావుల వాడకం, నీటి వృథాతో పడిపోతున్న భూగర్భజలాలు రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి. పెరిగిన సాగు విస్తీర్ణంతో చాలా గ్రామాల్లో అడుగంటిన చెరువులు దర్శనమిస్తున్నాయి. దీంతో పాతాల గంగ పతనమవ్వడంతో అన్నదాతల పొలాలు ఎండి మూగజీవాలకు మేతగా మారుతున్నాయి. కొందరు రైతులు పొలాలను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేస్తు అప్పుల పాలవుతున్నారు.

# కళ్యాణం... కమనీయం..!

## మార్మోగిన గోవింద నామస్మరణ.. భక్తిపారవశ్యంతో తరించిన భక్తులు

**బిజినేపల్లి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** పాలెం శ్రీ వెంకటేశ్వర ఆలయం గోవింద నామస్మరణతో మారుమోగింది. వెంకటేశ్వరస్వామి దివ్యకళ్యాణం కనులారా చూసేందుకు వేలాదిమంది భక్తులు హాజరయ్యారు. గోవింద నామస్మరణతో పాలెం మారుమోగింది. వేంకటేశ్వరస్వామి దివ్యకళ్యాణం కనులారా చూసేందుకు వేలాదిమంది భక్తులు హాజరయ్యారు. బుధవారం శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం వేంకటేశ్వరస్వామి సుప్రభాతసేవతో ప్రారంభమైన కార్యక్రమం తోమాలసేవతో ప్రారంభమైన కార్యక్రమం తోమాలసేవ, సహస్రనామార్చన, తిరుమంజనసేవ, హోమ బలిహరణ సమర్పణ జరిగింది. స్వామ అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యావచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, మధుపర్కం, కన్యాదానం, మాంగళ్య ధారణం, మాలమార్పిడి, తలంబ్రాలు వారనం మాయురం, ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాల గోష్టి, వేదమంత్రోచరణాల మధ్య, భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల మధ్య ప్రత్యేకంగా నిర్వహించారు.మహా హారతితో కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు నాగం కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీవారి కళ్యాణంలో భక్తులు భక్తిపారవశ్యంతో తరించారు. కొరవి రామానుజాచార్యులు ఆధ్యాత్మిక ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. అందరిలో భక్తిభావం పెంపొందించింది. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ గైక్వడ్ వైభవ్ రఘునాథ్ దంపతులను శాలువాతో సత్కరించి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని దేవాలయ చైర్మన్ జున్నా శేఖర్‌రెడ్డి అందజేశారు. స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఆర్జిత సేవా భక్తులకు తిరుమల తిరుపతి నుండి తీసుకొచ్చిన శ్రీవారి లడ్డు ప్రసాదం, శ్రీవారి కళ్యాణ చిత్రపటాన్ని ప్రత్యేకంగా కళ్యాణకర్తలకు అందజేశారు. దేవాలయ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని వేలాదిగా పాల్గొన్న భక్తులు స్వీక రించారు. శ్రీయస్వికన్నా రెడ్డి కూచిపూడి నృత్య ప్రదర్శన కర్ణాటక సంగీత కచేరి,సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సాయంత్రం స్వామివారిని గజవాహన సేవపై గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో వేదపండిత అర్చక బృందం విజయరాఘవాచార్యులు, జయంత్, శుక్ల, అర విండ్, చక్రవర్తి, ఆలయ ఛైర్మన్ జున్నశేఖర్‌రెడ్డి, కార్యనిర్వ హణాధికారి సిహెచ్ రంగారావు, ఎంపిపి పుష్పాల శ్రీనివాస్‌గౌడ్, ఆలయ కమిటి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.


కళ్యాణోత్సవంలో స్వామి అమ్మవార్లు


కళ్యాణోత్సవంలో స్వామి అమ్మవార్లు


కళ్యాణోత్సవంలో స్వామి అమ్మవార్లు


కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎస్పీ

## బిజెపిని మరింత పటిష్టం చేస్తాం..శాంతికుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ కోసం నిరంతరం క్రమశిక్షణతో పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని పాలమూరు మోదీ బండారి శాంతికుమార్ అన్నారు. అనంతరం బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులుగా పి. శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన కార్యక్రమానికి శాంతికుమార్ అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని నరెంద్రమోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్తున్నామని రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో మహబూబ్‌నగర్ జిల్లా బిజెపి పార్టీకి కంచుకోటగా మారుతుందని శాంతి కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నేతలు డికె అరుణ, జితెందర్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రేపటి నుంచి శ్రీ అలివేలు మంగ సమేత లక్ష్మి వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**ఉప్పునుంతల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు గ్రామంలో రేపటి (శుక్రవారం) నుంచి శ్రీ అలివేలు మంగ సమేత లక్ష్మి వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ వెంకటేశ్వంస్వామి దేవస్థాన కమిటి నిర్వాహకులు తెలిపారు. 16న శుక్రవారం ఉదయం 5.30 నిమిషాలకు ధ్వజారోహణం, ఉదయం 8 గం.లకు పూర్ణాభిషేకం, 10 గం.లకు శేషవాహనసేవ, ఉదయం 11.30 గం.లకు సూర్యవాహన సేవ, రాత్రి 7 గం.లకు స్వామివారి ప్రత్యేక పూజలు, 8 గం.లకు శ్రీవారి కళ్యాణ మహోత్సవం, రాత్రి 10 గం.లకు భక్త బృందంచే భజన కార్యక్రమం, 17న శనివారం వేకువజామున 5 గం.లకు రథోత్సవం,రాత్రి 8 గం.లకు కుంకుమార్చన, రాత్రి 9.30 గం.లకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.



## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.,!!

**- హాజరైన మున్సిపల్,మండల పరిషత్ చైర్మన్లు..**

**భూత్పూర్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** బుధవారం జరిగిన పలు వివాహ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్,మండల పరిషత్ చైర్మన్ కదిరే శేఖంరెడ్డి,మాజీ జెడ్పీటీసీ కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్‌లు హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించారు.భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన దివిటిపల్లికి చెందిన శివ వివాహానికి,భూత్పూర్ మండలం శేర్పల్లి(హెచ్) మాజీ సర్పంచి బోల శేఖర్ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించారు.వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,బోరింగ్ నర్సింహులు,గడ్డం రాములు,పులగుర్ల మల్లేష్,గొడుగు వెంకటరాజు,గడ్డం ప్రేమ్ కుమార్,సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,వడ్ల బ్రహ్మయ్య,బజార్ పరుశురాం,వి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు రాజుని పరామర్శ

**వనపర్తి టౌన్ ప్రతినిధి 14 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో 21వ, వార్డు హరిజనవాడ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు గంధం రాజును పరామర్శించిన మాజీ పార్లమెంటు సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు గంధం రాజును ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, యండి గౌస్, మహ్మద్ వహీద్, సయ్యద్, ముద్దసర్, పోతుల పల్లి యాదయ్య సాగర్, నందిమల్ల రమేష్, సయ్యద్ జమీల్, కొత్తకోట బాలయ్య నాయుడు, మహమ్మద్ ఖాదర్ తదితరులు ఉన్నారు.



## పలు శుభ కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎం.పి.రావుల చంద్రశేఖర్ రెడ్డి

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** పట్టణంలో జరిగిన పెళ్ళిళ్లు, గృహప్రవేశాలకు హజరై వధువరులను ఆశీర్వదించారు. బిఆర్ఎస్ కౌన్సిలర్ పాకనాటి కృష్ణ కూతురు వనప వివాహం పవన్‌తో జరిగింది. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. రాజానంగం బిఆర్‌యస్ నాయకులు నక్క చంద్రయ్య కుమారుని బాలరాజు, మేస్త్రీ కుమారుడు వినోద్‌సాగర్ వివాహలకు హజరైనారు. గన్నోజు లక్ష్మి, శివప్రసాద్ వివాహనికి బిజెపి మాజీ అధ్యక్షులు రామ్‌మోహన్ గృహప్రవేశానికి హజరైనారు. నిరంజన్‌రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి వెంట చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, కురుమూర్తి యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, వెంకటేష్, గంధం పరంజ్యోతి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్‌కుమార్, సతీష్ కుమార్ రెడ్డి పలువురు కౌనిలర్స్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పాకనాటి కృష్ణ కూతురు వివాహనికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి

## క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కబీర్ దాస్ నర్సింహులు

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రాజీవ్ గాంధీ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 3 మ్యాచ్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహులు బుధవారం ప్రారంభించారు. జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ రోజు మూడవ మ్యాచ్ అచ్చంపేట వర్సెస్ షాద్‌నగర్ మధ్య జరిగిన మ్యాచును టాస్ వేసి మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం రెండవ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికైన మహబూబ్‌నగర్ ప్లేయర్ గణేష్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును మాజీ కౌన్సిలర్ నాగేందర్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్, టోర్నమెంట్ కన్వీనర్ షేక్ జమాల్, ఇలియాస్, జాంగిర్, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కిఫాయత్ పాల్గొన్నారు.



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఇస్తున్న మాజీ కౌన్సిలర్ నాగేందర్ యాదవ్

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం...

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని 1వ వార్డుకు చెందిన తైలం తిరుపతమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతా బాధపడుతూ మంగళవారం మృతి చెందింది.ఈ విషయాన్నీ మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సమాచారం ఇవ్వగా మేఘన్న భరోసా కార్యక్రమం స్థానిక నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 ఆర్థిక సహాయాన్ని బుధవారం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్ పట్టణ అధ్యక్షుడు చీర్లచందర్.కౌన్సిలర్ బ్రహ్మచారి.మండ్ల దేవన్న నాయుడు. నాగులపల్లి రాము.మోహన్ రాజ్.ఏటీఎం మహేష్. తైలం సాయి.సూగురు భాస్కర్.బీసీ.చుక్క చింటూ కాంగ్రె స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రుణాలు పొందిన ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ సౌకర్యం..

### సహకార బ్యాంకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి
### అవగాహన సదస్సులో డిసిసిబి డైరెక్టర్, ఎజిఎం

**ఉప్పునుంతల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలోని రైతులకు, జిల్లా నాబార్డు సూచన మేరకు డిసిసిబి అచ్చంపేట బ్రాంచ్ వారు రైతులకు, బ్యాంకు ఖాతాదారులకు రుణాలు తీసుకున్న రైతులు రెన్యువల్ చేసిన వారికి అందిస్తున్న సేవలపై బుధవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు, ఎజిఎం అభయ్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు, సలహాలు అందించారు. రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పంట రుణాలు పొందిన ప్రతి రైతు రుణాలు సకాలంలో చెల్లించిన, రెన్యువల్ చేసుకున్న వారికి అనుకోకుండా ప్రమాదం జరిగి మృతి చెందిన వారికి 2 లక్షల వరకు పర్సనల్ ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిస్తుందని, ఒకవేళ గాయాల పాలైన వారికి లక్ష వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని వివరించారు. ప్రస్తుతం సంఘం ద్వారా 3852 మంది సభ్యులకు వ్యకిగత ప్రమాద భీమా చెల్లించడం జరిగిందని వివరించారు. సంఘం సభ్యులలో విఘ్నేష్‌పూర్ గ్రామవాసి చిలికేశ్వరం బొజ్జెమ్మ గత సంవత్సరం ఏప్రిల్ నెల 28న పిడుగుపాటుకు గురై మృతి చెందడం జరిగిందని వారి కుటుంబ సభ్యులకు సహకార సంఘం వారు ఇన్సూరెన్స్ కింద వచ్చిన 2 లక్షల చెక్కును డిసిసిబి డైరెక్టర్ సంఘ అధ్యక్షులు సత్తు భూపాల్‌రావు, డైరెక్టర్లు సూరం నారాయణ్‌రెడ్డి, ఆలూరి శ్రీను, సంఘ సిబ్బంది చేతుల మీదుగా రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు, ఎజిఎం అభయ్‌కుమార్, డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ శేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ మోహన్, సంఘ సిఇఓ కొత్త రవిందర్‌రావు, విండో డైరెక్టర్ సూరం నారాయణరెడ్డి, ఆలూరి శ్రీనివాసులు, సంఘం సిబ్బంది, సంఘం పరిధిలో నేటి రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిసిసిబి డైరెక్టర్



మృతి చెందిన రైతు కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కును అందజేత

# విద్యారంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం...

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ జహంగీర్...

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** ఈ నెల 8న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి విద్యారంగ సంక్షేమాన్ని సంక్షోభంలో నెట్టేసినదని బిఆర్ఎస్ పార్టీ వనపర్తి జిల్లా నాయకులు షేక్ జహంగీర్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.విద్యాసమాజ మార్పుకు అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది.విద్యా శాస్త్రీయ లౌకిక మానవ ప్రజాస్వామ్య విద్య అయితే ఆర్థిక అసమానలతో పాటు.సమాజంలోని అన్ని రకాల అసమానతలను వర్గ,కుల,లింగ,ఆధిపత్యం తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అంత కీలకమైన విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.2014.2015 సంవత్సరంలో విద్యారంగానికి సంబంధించిన బడ్జెట్ 10.8 శాతం కేటాయింపులు జరగగా 2023.24 లో 6.7 శాతానికి పడిపోయిందన్నారు.రాష్ట్ర ప్రగతికి ఎంతో దోహదపడి అత్యంత కీలకమైన విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్ కేటాయింపులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది కానీ విద్యారంగాన్ని విస్మరించడం వల్ల విద్యాభివృద్ధి కుటుంబడిపోతుందన్నారు.ప్రజటకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిప్రజల జీవితాలలో గుణాత్మక మార్పుకు నాంది పలికే.విద్యారంగాన్ని విస్మరించడం చాలా బాధాకరం,ఇట్టి నిర్ణయం వల్ల నాణ్యవంతమైన విద్య కొరవడి విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంది.గత ప్రభుత్వం విద్య మీద ఎంతో చిత్తశుద్దితో 1000 గురుకుల పాఠశాలలను స్థాపించి నాణ్యమైన విద్యా,ఆహారాన్ని అందించి మంచి విద్యను విద్యార్థులకు అందించిందని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర విద్యాభివృద్ధికి తోడ్పాటు పడాల్సి న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ బడ్జెట్ ద్వారా తేటతెలమవుతుంది.తక్షణమే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని సమీక్షించి భవిష్యత్తు విద్యావిధానాన్ని రూపొందించడానికి విద్యారంగ మేధావులతో విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి విద్యా కమిషన్ ఏర్పాటు చేసి విద్యారంగం పై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ప్రభుత్వం ఏర్పడి రెండు నెలల కాలం గడుస్తున్న కేవలం గత ప్రభుత్వం,మాజీ సీఎం కేసీఆర్ విమర్శించడమే తన పనిగా పెట్టుకున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడైనా ప్రజల సంక్షేమం విద్యార్థుల సంక్షేమం వైపు దృష్టి సారించి పేద ప్రజల అభివృద్ధి కొరకు గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన విధంగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేద్దాం..

**కొత్తకోట,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేద్దాం అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కే వెంకటయ్య కార్మికులకు పిలుపునిచ్చారు.బుధవారం కొత్తకోట మండల కేంద్రంలో ప్రజా సంఘాల ముఖ్య నాయకులతో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వనజ కుమారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంకార్మికులు అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు.నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని కనీస వేతనం 26,000 నిర్ణయించాలని కోరుతూ సమ్మె చేయడం జరుగుతుందని వారు చెప్పారు.పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుందని తిరిగి 12 గంటల పని విధానం అమలు చేస్తుందని కాంట్రాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మూడు రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ సమ్మెలో బిల్డింగ్ కార్మికులు హమాలీలు రిక్షా కార్మికులు అంగన్వాడీలు ఆశ కార్యకర్తలు మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులు ఐకెపి వివో ఏలు ఆటో తుఫాను డ్రైవర్లు రైతులు వ్యవసాయ కూలీలు బీడీ మధ్యాహ్న భోజనం కార్మికులు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు పాల కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వరమ్మ,ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల,సంతోష,గీత,రేవతి,మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు ఆనంద్ రాజు,వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.




కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

# బీచుపల్లి కోదండ రామాలయంలో ఘనంగా వసంత పంచమి..

### 200 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

**ఇటిక్యాల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీచుపల్లి కోదండ రామాలయంలో బుధవాం వసంత పంచమిని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ అభిషేకాలు, విశేష అలంకరణ వంటి ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకుని సరస్వతి ఆలయంలో తల్లిదండ్రులు చిన్నారులతో కలిసి వచ్చి సరస్వతి ఆలయంలో అర్చకులు భువనచంద్ర దినకరాచార్యులు, దత్తుస్వామి, భానుమూర్తిల ఆధ్వర్యంలో సుమారు 200ల మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమిని పుస్కరించుకుని కోదండ రామాలయంలో నిర్వహించే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా పెబ్బేరు, కొత్తకోట, వనపర్తి, చుట్టుపక్కల గ్రామాల నుంచి తల్లిదండ్రులు చిన్నారులతో కలిసి వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులచే చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. జాతీయ రహదారి పక్కన కృష్ణనది తీరాన వెలసిన కోదండ రామాలయంలోని సరస్వతి ఆలయంలో చిన్నారులకు సాంఘిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున చేరుకోవడంతో మరో బాసర సరస్వతి ఆలయంగా భక్తులతో సందడి నెలకొంది. అంతేకాక వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు సంఘాల గ్రామానికి చెందిన అయ్యప్ప రెడ్డి ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ సురెంద్రరాజు తెలిపారు.




సరస్వతి ఆలయంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, తల్లిదండ్రులు

# నియామక ఉత్తర్వులు అందుకునేందుకు హైదరాబాద్‌కు ట్రైనీ కానిస్టేబుళ్లు

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీద ఎస్‌సిటిపిసిఎస్ గా నియామక ఉత్తర్వులు అందుకునేందుకు గాను ట్రైనీ కానిస్టేబుళ్లకు వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఆదేశానుసారము వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ మాట్లాడుతూ చట్టాన్ని పరిరక్షించే అధికారులుగా పోలీస్ శాఖలో అడిగిడు తున్నారు. నేటి నుండి మీకు క్రమ శిక్షణ కూడా జీవితం అలవడు తుందని, వనపర్తి జిల్లా లకు చెందిన 183 మంది అభ్యర్థులు వున్నారని, ఇందులో సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీస్, ఎక్సైజ్, జైలు వార్డన్స్, పోలీసు ఐటీ కమ్యూనికేషన్‌లకు చెందిన వారు ఉన్నారని అడిషనల్ ఎస్పీ తెలియజేశారు. కలెక్టరేట్ ఏవో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడంతో పాటు ప్రజలకు నిరంతరం సేవలందించాలని, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాటు లైజనింగ్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





ట్రైనీ కానిస్టేబుళ్లకి అభినందనలు తెలుపుతున్న అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్

# మత సామరస్యాలకు ప్రతీక జిందాషా వలీ దర్గా ఊర్సు ఉత్సవాలు...

### -కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి

**వెల్దండ,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మత సామరస్యాలకు ప్రతీక వెల్దండ మండల కేంద్రంలోని జిందాషా వలీ దర్గా ఊర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. బుధవారం వెల్దండ మండల కేంద్రంలోని హజరత్ సయ్యద్ ఖాజా జిందా షా వలీ దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. దర్గాపై దట్టీలు, పూలమాలలు సమర్పించి ఫాతిహాల్లో పాల్గొన్నారు. ఊర్సు ఉత్సవాలకు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూప తిరెడ్డిని దర్గా నిర్వాహకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని దర్గాల వద్ద ఊర్సు ఉత్సవాలు నిర్వహించడం ప్రతి ఏటా అనవాయితీగా వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఊర్సు ఉత్సవాల్లో కుల మతాలకు అతీతంగా అందరు కలిసి నిర్వహించుకోవడం శుభ సూచికమని ఆయన అన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు షంషుద్దీన్, ఇలియాస్, సాధిక్, యాఖుబ్, అలీమ్, రషీద్, మేరాజ్, జహంగీర్, వలియోద్దిన్, ఖలీమ్, ఇమ్రాన్, సమీర్ అహ్మెద్ షేక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెబ్బేరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలోని ఏటిగడ్డ శాఖపూర్ గ్రామానికి చెందిన సాయికుమార్ రోడ్డు ప్రమాద సంఘటనలో తలకు తీవ్ర గాయలవగా హైదరాబాద్ అమీర్‌పేటలోని వెల్‌నెస్ హస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం చికిత్స పొందుతున్న బాధితున్ని పరామర్శించారు. సంబంధిత డాక్టర్‌లతో మాట్లాడుతూ బాధితునికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. చికిత్సకు అవసరమైన ఎల్ఓసినిఇ త్వరగా అందించాలని సిబ్బందికి సూచించారు.బాధితుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కాంగ్రెస్ నాయకులు రంజాన్ తదితరులున్నారు.



## నాయకులు సేవాతత్పరులుగా పేరు తెచ్చుకోవాలి

### గిరిజన సేవా సమితికి నిరంజన్‌రెడ్డి సన్మానం



**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** జిల్లా గిరిజన సేవా సమితి నూతన అధ్యక్షులుగా ఎన్నికైనా ముడావత్ చంద్రునాయక్‌నీ కమిటీ సభ్యులు నారాయణ నాయక్, జహంగీర్ నాయక్, గౌరవ అధ్యక్షులు కృష్ణా నాయక్‌ను మాజీ మంత్రివర్యులు నిరంజన్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంక్షేమం కోసం కృషి చేయాలని, వివాదరహితులుగా పేరు తెచ్చుకోవాలన్నారు.ఈసన్మాన కార్యక్రమంలో ఎంపిపి కృష్ణా నాయక్, ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, హనుమంతు నాయక్, శ్రీధర్ నాయక్, అర్జున్ నాయక్ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో రాణిస్తున్న కౌశిక్


**కొత్తకోట,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ధారమోని మహేష్ కుమారుడు దారమోని కౌశిక్ క్రికెట్ టోర్నమెంట్ లో తమ సత్తా చాటుతూ విన్నర్ గా నిలిచారు.అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్లో పోటీలు హైదరాబాద్‌లోని హకీంపేట్ డిఎంఆర్ సి గ్రౌండ్లో ఇక్బాల్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు.అందులో మొదటి విజేతగా కౌశిక్ టీం నిలిచింది.క్రికెట్లో రాణిస్తూ అందరిని అబ్బురపరుస్తున్న కౌశిక్ ను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా అకాడమీ కోచ్ సంతోషం వ్యక్తం చేస్తూ కౌశిక్‌ను అభినందించారు.



## భక్తి శ్రద్ధలతో వసంత పంచమి

**ఉప్పునుంతల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మండలంలో వసంత పంచమి పర్వదినాన్ని బుధవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా పాఠశాలల్లో సరస్వతిదేవి విగ్రహానికి పూలమాల వేసి పూజలు చేశారు. జ్ఞాన ప్రదాయినిగా చదువుల తల్లిగా విరాజిల్లుతున్న సరస్వతి దేవి కటాక్షాలు తమపై ఉండాలని విద్యార్థులు ప్రార్థించారు. వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తే వారు జ్ఞానవంతులుగా వర్ధిల్లుతారని విశ్వాసంతో సరస్వతి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత...



**వెల్దండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అంబే ద్కర్ కాలనీకి చెందిన క్రీడాకారులకు రూ.4వేలతో సమ కూర్చిన క్రికెట్ కిట్‌ను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బస నమోని శ్రీను ముదిరాజ్ బహుకరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు శారీరక దేహదా రుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.కార్యక్రమంలో ముదిగొండ రమేష్, బద్రిలింగం, దాసరిమహేష్,పడక రామకృష్ణ,మారెపల్లిశ్రీను,గంటల శ్రీకాంత్, అర్జున్‌గౌడ్, రాజు, శ్రీను, ఆనంద్‌తో పాటు ఉన్నారు.



దర్గాలో ప్రత్యేక ఫాతిహాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## ఎస్ఐకి ఘన సన్మానం



**వెల్దండ, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** వెల్దండ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రవిని జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐమాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. ఎస్ఐని సన్మానించిన వారిలో రమేష్‌యాదవ్, రవీందర్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, మల్లేష యాదవ్, అంజయ్య, మహిపాల్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు మాడా రుణాలు అందించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

**వెల్దండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయంలో లబ్ధిదారులకు మంజూరైన మాడా రుణాలను అందించాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆయన నివాసంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యేకు వినతి అందించిన వారిలో వెంకట్‌నాయక్, పంతులనాయక్, రవినాయక్‌తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## ప్రోటోకాల్ పాటించకుండా సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ కార్యకర్తలు

**అధికారులు స్పందించాలి : బాలానగర్ మండల వైస్ ఎంపిపి వెంకటాచారి**



బాలానగర్ మండల వైస్ ఎంపిపి వెంకటాచారి

**బాలానగర్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ తీర్మాణం లేకుండా, ప్రజా ప్రతినిధులకు గాని, సంబంధిత అధికారులకు గానీ సమాచారం లేకుం డానే కొంత మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాలానగర్ మండల కేంద్రంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ఎలా ప్రారంభిస్తారో ప్రజలకు తెలియాల్సిన అవ సరం ఉందని బాలానగర్ మండల వైస్‌ఎంపిపి వెంకటాచారి డిమాండ్ చేశారు. సిసి రోడ్డు నిర్మాణ పనులను ఒక పద్ధతి పాడు లేకుండా కాంగ్రెస్ కార్యకర్తలే సిసి రోడ్డు పనులను ప్రారంభించారని, కాని వాటి నిర్మాణ వ్యయ మెంత, నాణ్యత ప్రమాణాలు లాంటి విషయాలు పట్టించుకోకుండానే ఏదో నాసిరకంగా పనులు చేపట్టారని విమర్శించారు. ప్రోటోకాల్ ప్రకారంప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు సమా చారం ఇవ్వకుండానే ప్రారం భించడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. కనీసం గ్రామ పంచాయతీ కార్యదర్శికి గాని, గ్రామ పంచాయతీ ఏఈకి గాని స్పెషల్ ఆఫీసర్‌కు గాని, స్థానిక ఎంపిటిసికిగాని సమాచారం ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలే కొబ్బరికాయకొట్టి సిసిరోడ్డు ప్రారంభించడం సమంజసం కాదని, దీనిపై పంచాయతీరాజ్ ఎస్సీ, జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయబోతున్నట్లు వెంకటాచారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎంపిడిఓగా కాళప్ప



నూతన ఎంపిడిఓను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

**కోయిల్‌కొండ, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** మండల అభివృద్ధి అధికారిగా కాళప్ప బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పదవి బాధ్యతలు చేపట్టిన నూతన ఎంపిడిఓ మాట్లాడుతూ కోయిల్‌కొండ మండల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. పార్టీల కతీతంగా ప్రజలందరిని కలుపుకుని వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరింపజేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతన ఎంపిడిఓగా పదవి బాధ్యతలు చేపట్టిన కాళప్పను కార్యాలయ సూపరింటెండెంట్ హరీశ్వర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

## మెడికల్ కళాశాలలో తరగతులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



మెడికల్ కళాశాలను పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** జిల్లా మెడికల్ కళాశాల మంజూరు అయినందున త్వరలో తరగతులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. బుధవారం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శించి మెడికల్ కళాశాల విద్యార్థుల కొరకు ప్రారంభించే తరగతుల గదులు ఇతరత్రా తనిఖీ చేశారు. ఈ సందర్భగా కలెక్టర్‌మాట్లాడుతూ త్వరలో మెడికల్ కళాశాల విద్యార్థులు, తరగతులు ఈ అకాడమిక్ ఇయర్‌లో ప్రారంభం కానున్నాయని అందుకు ఆసుపత్రిలో అన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రంజిత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూసాపేట ఎంపిడిఓగా కృష్ణయ్య

**మూసాపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రంలోని ఎంపిడిఓగా కృష్ణయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. మూసాపేట మండల ఎంపిడిఓగా పని చేస్తున్న స్వరూప బదిలీపై జయశంకర్ భూపాలపల్లికి వెళ్లగా ఆమె స్థానంలో నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి నుండి బదిలీపై మూసాపేట మండలానికి వచ్చి ఎంపిడిఓగా కృష్ణయ్య బాధ్యతలు చేపట్టారు. ఎంపిడిఓ కృష్ణయ్యను ఎంపిపి సరోజ, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా శాలువాతో సన్మానించారు.



# యునానికి పెరుగుతున్న ఆదరణ

- ధీర్ఘకాలిక వ్యాధులు సైతం నయం..
- నాటి హకీంలే నేటి యునాని వైద్యులు..
- భూత్పూర్‌లో యునాని మందులకు భలే గిరాకి..
- యునాని పట్ల ప్రజలకు చక్కటి అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు..
- విస్తృతంగా యునాని శిబిరాలనేర్పాటు చేస్తున్న భూత్పూర్ ప్రభుత్వ యునాని వైద్యశాఖ



ఠాగూర్ మెమోరియల్ పాఠశాలలో విద్యార్థులకు యునాని మందులు పంపిణీ చేస్తున్న యునాని డాక్టర్ జహిరొద్దిన్



భూత్పూర్ పోలీస్ కార్యాలయంలో యునాని మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**భూత్పూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఒకప్పుడు యునాని అంటే తెలియని ప్రజలు ఇప్పుడిప్పుడే యునాని పట్ల అవగాహనకు వస్తున్నారు. యునాని అంటే జడీబూటి మందులు, హకీంబాబాలు, లేహ్యాలు అనే వ్యామోహాలనుంచి సామాన్య జనులు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారు. యునాని వైద్యం దాదాపుగా ఏడు వేల సంవత్సరాల నుంచే వాడుకలో ఉంది. ఇది ఎక్కువగా గ్రీస్, మాసిడోనియా, పర్షియా, గ్రీన్ లాండ్ వంటి ప్రాశ్చాత్య దేశాలలో బహుప్రాచుర్యంలో ఉన్న అత్యంత సులువైన వైద్యం యునాని. ఆయుర్వేదం భారతదేశంలో ఎక్కువగా వాడుకలో ఉండేది. యునాని వల్ల నయంకాని ధీర్ఘకాలిక రోగాలు సైతం నయమౌతుండడంతో యునాని వైద్యం నేడు బహుళ ప్రచారంలోకి వచ్చిందనే చెప్పాలి. ఇదివరకు యునాని వైద్యులు, వైద్యశాలలు జిల్లా కేంద్రాలు, తాలూకా కేంద్రాలలో మాత్రమే ఉండేవి. వాటిని అక్షరాస్యులైన నాగరికులు పెద్దగా పట్టించుకునే వారు కాదు. కానీ రోజులు మారాయి. ప్రభుత్వాలు యునాని మందుల పట్లఅవగాహన సామాన్య ప్రజలకు కల్పించేందుకు యునాని వైద్యశాలల్ని మండల కేంద్రాలు, పెద్ద పెద్ద మేజర్ గ్రామపంచాయతీ కేంద్రాలలో ఏర్పాటు చేసి యునాని శాఖలో ప్రత్యేకించి అనువజ్ఞులైన, సుసుక్షితులైన అర్హతలు కల్గిన వైద్యుల్ని నియమించి తగిన మందుల్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుతుండడంతో మండల కేంద్రాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులలో యునాని వైద్యశాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో సంబంధిత యునాని వైద్యులు యునాని మందులు వాటి పనితీరు పట్ల ఆసుపత్రులకు వచ్చే రోగులు, సందర్శకులకు విస్తృతమైన అవగాహన కల్పిస్తున్నారు. ఇదేకోవలో భూత్పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాఖకు అనుబంధబంధ శాఖగా యునాని వైద్యశాలను గతేడాది ఏర్పాటు చేశారు. ఈ శాఖకు అనుభవజ్ఞుడైన యునాని వైద్యనిపుణులు డాక్టర్ జహీరొద్దిన్‌ను కూడా నియమించారు. నాటి నుంచి నేటి వరకు భూత్పూర్ పీహెచ్‌సీలో సామాన్య వైద్యంతో పాటు యునాని వైద్యం దానితో పాటు రోగులు కూడా రోజు రోజుకు పెరుగుతుండడంతో విశేషం. యునాని వైద్యులు డాక్టర్ జహిరొద్దిన్ కేవలం ఆసుపత్రికి వచ్చే సందర్శకులు, రోగులకే కాకుండా తన వైద్యాన్ని, యునాని మందుల్ని విద్యాలయాలు, ప్రభుత్వ శాఖలకు విస్తరించారు. విరివిగా క్యాంపులనేర్పాటు చేసి మందుల్ని ఉచితంగా పంపిణీ చేస్తు యునాని పట్ల ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి అవగాహన పెంచుతున్నారని పలువురు స్థానికులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కాలంగా బాధిస్తున్న ధీర్ఘకాలిక వ్యాధులు కడుపునొప్పి, గ్యాస్ట్రబుల్, డయాలసిస్, గుండెనొప్పి, రక్తస్రావం, కండరాల నొపుల వంటి వ్యాధులతో బాధపడుతున్న ఎందరో రోగులు యునాని శిబిరాలలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని యునాని మందులతో నయమౌతున్నారనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. గడిచిన ఆరు నెలల నుంచి భూత్పూర్ మండల కేంద్రంలోని యునాని వైద్యశాఖ సేవలు ముఖ్యంగా యునాని వైద్యుడు డాక్టర్ జహిరొద్దిన్ పడుతున్న శ్రమకు తగ్గ ఫలితాలు లభిస్తున్నాయనే అభిప్రాయం లేకపోలేదు. ఏదేమైన భూత్పూర్‌లో యునాని వైద్యనిపుణుడు డాక్టర్ జహిరొద్దిన్ నేతృత్వంలోని యునాని వైద్యశాఖ సామాన్యులలో అవగాహన పెంపొంది మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందని చెప్పక తప్పదు.



మున్సిపాలిటీలో సిబ్బందికి యునాని మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## బిజెపి కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం!



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భరత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటీయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటియూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు.. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి. బాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతి ఘటనకు పూరుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల పై ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని...పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారాలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజాల సమస్యలను పరిష్కరించలేదు భారత్ వెలిగిపోతుంది. అచేదిన్ అయేగా. విశ్వగురు. అత్మనిర్భర్ భరత్. మేకిన్ ఇండియా వంటి. మోసపూరిత నినదలిచ్చిన ఏమి ఒరగలేదు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చినారు. నేడు ఉద్యోగ కల్పన పోయింది. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది శ్రామికుల నిజ వేతన వేతనాలు 20 శాతం తగ్గిపోయాయి ప్రపంచంలో 125 దేశాలలో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉంది. మన అభివృద్ధిలో 191 దేశాలలో ఇండియా 132వ స్థానంలో ఉంది హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోషం జీవన సూచి 2023 ప్రకారం 180 దేశాలలో భారత్ 160 స్థానంలో ఉంది.. బిజెపి నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థలు లాభాలు గరిష్ట స్థాయికి చేరాయి. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వసరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుంది. ఊహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగనమ్ముతునది. నేషనల్ మనిటైజేషన్ పైపులైన్ ఎన్ఎంపి పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రవేటికరిస్తున్నది. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కార్డులను తెచ్చింది కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది సమ్మె హక్కులను కాలరాస్తున్నది పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది తిరిగి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెస్తుంది కాంటాక్ట్ లేబర్ విధానాన్ని అన్ని రంగాలలో మరింత పెంచి శ్రమదోపిడికి గురి చేస్తున్నది కనీస వేతనం నెలకు 26,000/ నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదు కోట్లాదిమంది కార్మికులకు వర్తింపజేసే ఈపీఎస్ పెన్షన్ నెలకు 10,000/ రూపాయలు పెంపు, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ఓ పి ఎస్‌ను పునరుద్ధరణను వ్యతిరేకిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు 8వపే కమిషన్ నియమించకుండా జోక్యం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల. రాజు. సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్...సీఐటీయూ జిల్లా నాయకులు మద్దిలేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల సిబ్బంది, విద్యార్థులు

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని బురదపేట కాలనీలో గల మాంటిస్సోరి ట్రెడిషన్స్ హై స్కూల్లో బుధవారం రోజు వసంత పంచమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సరస్వతి పూజతో పాటు విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పి. రవి ప్రకాశ్‌రెడ్డి చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. అనంతరం విద్యార్థులకు తల్లిదండ్రులకు విద్యాభిమానులకు రవి ప్రకాశ్ రెడ్డి వసంతపంచమి వేడుకలో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేసి, వారికి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి. రవి ప్రకాశ్‌రెడ్డి, సుమబిందు, పి. నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 16న గ్రామీణ బందును విజయవంతం చేయాలి

**సిఐటియ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి పిలుపు**



సమ్మెకు సంబంధించి కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు

**ఇటిక్యాల, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర, కార్మిక సంఘాలు, రైతు సంఘాల సంయుక్త కిసాన్‌మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ. వెంకటస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు పిలుపునిచ్చారు. బుధవారం ఎర్రవల్లి, ఇటిక్యాల మండలాలలో వివిధ రంగాల కార్మికులతో కలిసి కరపత్రాలు పంచుతూ అందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, రైతులకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని, ఉపాధి హామీ పనిని 200ల రోజులకు పని దినాలను పెంచి 600 రూపాయల కూలీ ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోస ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యలతో బాధపడుతున్న కార్మికులు రైతులు, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితమై పోరాటం చేయకుండా మతోన్మాద విధానాలను రెచ్చగొట్టి ఐక్యం కానివ్వకుండా చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కార్మికవర్గ హక్కులను కాపాడుకునేందుకు జరుగుతున్న దేశభక్తియుతమైన సమ్మె అని ఈ సమ్మెలో కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలందరూ 16వ తేదీన సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు బీమపల్లి, తిరుపతి, తిమ్మప్ప, నరసింహ, జగన్, రామకృష్ణ, నాగేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగొండలో సిసి రోడు పనులు ప్రారంభం



వెలుగొండలో సిసి రోడ్లను వేస్తున్న దృశ్యం

**బిజినేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** పెనుగొండ గ్రామంలో బుధవారం ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద రూ. 40 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదరరెడ్డి, ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సహకారంతో రూ.40 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నాగిరెడ్డి, నాయకులు తిరుపతయ్యగౌడ్, మల్లేష్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నూతన దేవతామూర్తులు, ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**అయిజ ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** పట్టణంలోని వెలసిన శ్రీశ్రీ భ్రమరాంబిక గుంత తామలింగేశ్వర స్వామి ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్టాపన ధ్వజస్తంభం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పండితులు వేదమంత్రాలతో భ్రమరాంబిక, గణపతి, నంది, సత్యనారాయణ స్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, రాఘవేంద్రస్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. భక్తుల ప్రతిష్టాపన నిర్వహించారు. గత రెండు రోజులుగా అంగరంగవైభవంగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆలయకమిటీసభ్యులు, భక్తులు, మహిళలుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దామోదర సంజీవయ్య జయంతి



**వనపర్తిటౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సమతా వాది మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103 జయంతి ప్రోగ్రామును టీజేఏసీ ఆధ్వర్యంలో , ఘనంగా నిర్వహించారు. ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్, మాట్లాడుతూ, దళిత, వర్గాల, ఆశాజ్యోతి సమతా వాది సంజీవయ్య 20వ శతాబ్ది తెలుగు ప్రజల మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య నిరాడంబరుడు స్నేహశీలి దేశభక్తుడు బహుజనుల పక్షపాతి ప్రజల కోసం జీవితాంతం పోరాడిన నిజాయితీకి మారుపేరునిలిచిన గొప్ప జాతీయ నాయకుడి గామన్ననలుపొందారు. ఈ కార్యక్రమంలో కవిపండితుడు బూరోజుగిరిరాజాచారి కవిశ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు కావలీ బాలస్వామి నాయుడు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకుడు బాలేమియా, విశ్వబ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర చారి, నాయకుడు సత్యం చారి, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షర్యాతపై అవగాహన అవసరం



ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన పోస్టర్ విడుదల చేస్తున్న లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్

**లింగాల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ప్రజలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కౌశల్ కిశోర్ అన్నారు. బుధవారం లింగాల మండల కేంద్రంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫ్రర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని, ఆర్థిక వ్యవహారాలు రిజర్వ్ బ్యాంకు గుర్తించిన ఆర్థిక సంస్థల ద్వారా చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంస్థలలోఆర్థిక మోసాలు జరిగిలే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటగ్రేటెడ్ బ్యాంకింగ్ అంబుడ్స్ మన్ ద్వారా పరిష్కారం పొందవచ్చన్నారు. అనంతరం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫ్రర్మేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ కె. అశోక్ మాట్లాడుతూ బ్యాంకులో అందించే సేవింగ్, రుణ పథకాలను, భీమా పథకాలు, సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా చెందాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫ్రర్మేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ కె. అశోక్, నాగర్‌కర్నూల్‌సిఎఫ్ఎల్ జ్యోతి, శశిపాల్, అచ్చంపేట సిఎఫ్ఎల్ పాండు, పాండుకుమార్, లింగాల సిఎఫ్ఎల్ మన్సూర్, రూపేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సిఐటియు నేతలు

**కోయిల్‌కొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** నెల 16 నిర్వహించే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు కార్యదర్శి సుతారి తిరుమలయ్య కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండల కేంద్రమైన కోయిల్‌కొండలో భవన కార్మిక సంఘం, హమాలీసంఘం ఆధ్వర్యంలో సమ్మె గోడపత్రికను ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, గ్రామ పంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, మధ్యాహ్న భోజనం వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర స్కీం వర్కర్లు అందరిని వెంటనే రెగ్యులరైజ్ చేసి నెలకు రూ. 26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పూనుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్మికులు, కర్షకులుఈనెల 16 ఉదయం10 గం. లలోపు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహబూబ్‌నగర్ వాసి మృతి

**అలంపూర్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన అమర్‌ప్రసాద్ (34) ఈ నెల 12వ తేదీన మహబూబ్నగర్ నుండి కర్నూలుకు పని నిమిత్తం వచ్చారు. తన పని ముగించుకుని తిరుగు ప్రయాణంలో బైక్ పై వస్తుండగా మానవపాడు మండలం 44వ జాతీయ రహదారిపై అదుపుతప్పి తాను వెళుతున్న ద్విచక్ర వాహనం బోల్తా పడింది. ఈ సంఘటనలో తీవ్ర గాయాలు కావడంతో అమర్ ప్రసాద్‌ను హుటాహుటిన చికిత్స నిమిత్తం కర్నూల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందించినట్లు ఆయన తెలిపారు.

## ముగిసిన టిఎస్‌పిఎల్ క్రికెట్ టోర్నమెంట్

**అయిజ ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా తిక్క వీరేశ్వర స్వామి ప్రీమియర్ లిగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి అధ్యక్షతన 13 రోజులుగా కొనసాగి బుధవారం ముగించబడింది. ఈ టోర్నమెంటులో మొదటి విజేతగా అజయ్ లెవెన్ టీం సాధించగా, రెండవ బహుమతి యూనిక్ స్పోర్ట్స్ టీమ్ వారు సాధించారు. వీరికి మొదటిబహుమతి 77777 రూపాయలతో పాటు కప్పును టీం సభ్యులకు మెడల్స్‌ను బహుకరించారు. రెండవ బహుమతి 55555 రూపాయలతో పాటు కప్పు టీం సభ్యులకు మెడల్స్‌ను బహుకరించారు. ఈ బహుమతులనుశాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ బహుమతి ప్రదాత మురారి సోమశేఖర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలాచారి, తనగల సీతారామిరెడ్డిల చేతుల మీదుగా బహుకరించారు. ఈ కార్యక్రమానికి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ నాయకులు హజరయ్యారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపులో మహిళలదే ప్రధానపాత్ర

● 12 పార్లమెంట్ స్థానాలను గెలుస్తాం

● రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎం. సునితరావు



సమావేశంలో మాట్లాడుతున్న సునితరావు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో మహిళలదే ప్రధాన పాత్ర అని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎం. సునితరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. మండల, బ్లాక్, బూత్, గ్రామస్థాయిల్లో మహిళా కాంగ్రెస్‌ను పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 12కిపైగా పార్లమెంట్ స్థానాలను గెలుపే లక్ష్యంగా పార్లమెంటరీ స్థాయి మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా ఓటు బ్యాంకు కీలకమైనదని, మహిళలతోనే విజయం సాధ్యమైందన్నారు. నామినేటెడ్ పదవుల్లో మహిళ కాంగ్రెస్‌కు 33 శాతం ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నాకు గోషామహల్ టికెట్ ఇచ్చి నిలబడడానికి అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. బిఆర్‌ఎస్, బిజెపి వ్యతిరేక ప్రచారానికి మహిళా కాంగ్రెస్ అడ్డుకట్ట వేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. ప్రతి వ్యక్తిపై లక్షన్నర అప్పు పెట్టారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు డిపాజిట్ కూడా దక్కవన్నారు. జిల్లాల వారిగా అర్హులైన మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లకు నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాలని అధిష్టానంతో మాట్లాడడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత,వివిధ అసెంబ్లీ,మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు మహబూబ్‌నగర్ పార్లమెంటరీ మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం జిల్లా అధ్యక్షురాలు వసంత అధ్యక్షతన నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మహిళా కాంగ్రెస్ కమిటీలను పూర్తిచేసి, పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో వసంత పంచమి



వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**బిజినేపల్లి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మేధాన్ష్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో వసంత పంచమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అక్షరానికి అధిష్టాన దేవత అయిన సరస్వతీ అమ్మవారి పూజ నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రవిందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ జి.రమేష్, వైస్ ప్రిన్సిపల్ జి. రవికిరణ్, కృష్ణతేజ, కృష్ణారెడ్డి,రమణగౌడ్, భాగ్యమ్మ, సోమ్లా, విష్ణు, కళ్యాణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల ఆకాంక్షలను నెరవేర్చేది కాంగ్రెస్

● జడ్పీటిసి తూమ్ హరిచరణ్‌రెడ్డి



సిసి రోడ్లను ప్రారంభిస్తున్న జడ్పీటిసి ప్రజా ప్రతినిధులు

**బిజినేపల్లి,ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** తెలంగాణలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి వంటి పేదల ఆకాంక్షలను నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీ ఒకటేనని జడ్పీటిసి తూమ్ హరిచరణ్‌రెడ్డి అన్నారు. అల్లిపూర్ గ్రామంలో బుధవారం రూ. 30 లక్షలతో వేస్తున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. జడ్పీటిసి హరిచరణ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలే పేదలను సంపన్నులను చేస్తాయని చెప్పారు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని సోనియాగాంధి తెలంగాణ ఇచ్చిన విషయాన్ని ప్రజలు గమనించారని చెప్పారు. పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీవంద రోజుల్లో మహాలక్ష్మి,రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలను పూర్తి చేస్తుందని చెప్పారు. కాగ్రెస్ పార్టీతోనే పేదల జీవితాలకు వెలుగులు వస్తాయని పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి తేవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలనికోరారు.కార్యక్రమంలో మాజీసర్పంచ్ లక్ష్మి, ఎంపిటిసి రామరాజు, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటస్వామి, ఎంపిటిసి మల్లేష్ పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు



**జడ్చర్ల,ఫిబ్రవరి14 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో బాలాజీ నగర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘం మాజీఅధ్యక్షుని నడిమంటి రవి ప్రథమ వర్ధంతి దినోత్సవం సందర్భంగా ఆ సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ విద్య, బ్లడ్ క్యాంపు ఇంఛార్జి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సమాజ సేవకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, నడిమింటి రవి వర్ధంతి సందర్భంగా గొప్ప విషయమని కుటుంబ సభ్యులకు క్యాంప్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. క్యాంపులో ఆసుపత్రి సిబ్బంది, స్టాఫ్ నర్సు సరస్వతి టెక్నిషియన్ నవ్వెబేగం, సిబ్బంది కౌన్సిలర్ రాజు, సంఘం నాయకులు, అధ్యక్షులు శివకుమార్, శేఖర్‌రాజు, లక్ష్మయ్య, శ్యామ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసం



**జడ్చర్ల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** వసంత పంచమి సందర్భంగా బుధవారం జడ్చర్లలోని సరస్వతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి పట్టణ, పరిసర గ్రామాలలోని ప్రజలు తమపిల్లలను తీసుకుని వచ్చి అక్షరాభ్యాసం చేయించుకున్నారు. అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పురోహితులు, బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం నుండి పాఠశాలకు తెప్పించిన కుంకుమ, సరస్వతి మాత ఫొటోను తల్లిదండ్రులకు అందజేసి,చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం చేయించి ఆశీస్సులనుఅందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షురాలు పద్మలీల మాట్లాడుతూ సరస్వతిమాత పుట్టినరోజు అయిన వసంత పంచమిరోజు అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పాఠశాల కార్యదర్శి నోముల కృష్ణయ్య, రాధాకృష్ణ,సంస్కార భారతి సభ్యులు,వెంకోబా,ఆర్యసమాజ బంధువులు గుబ్బా అశోక్,సత్యనారాయణ,నవీన్‌తో పాటు వారిసతీమణి రవళి,శారద ప్రధానాచార్యులు డి. వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా మహేశ్వర్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా టి.మహేశ్వర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఛార్జ్ తీసుకున్న ఆయనను మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాలకవర్గం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ జి. రవినాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టరేట్‌లోని వారి చాంబర్‌లో కలిసి బొకే అందజేశారు.నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసిన ఆయన బదిలీపై మహబూబ్‌నగర్‌కు మున్సిపల్ కమిషనర్‌గావచ్చారు.ఈ మేరకుమున్సిపల్ కార్యాలయంలో నూతన ఛైర్మన్‌ఆనంద్‌గౌడ్‌తో పాటు పాలకవర్గం ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న నూతన ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, పాలకవర్గం

## ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా ఇంటర్ విద్యాధికారి డా. శ్రీధర్‌సుమన్



**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలను ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి డా.శ్రీధర్‌సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌లో జనరల్ విద్యార్థులకు 20 మార్కులు, ఒకేషనల్ విద్యార్థులకు 10 మార్కులున్నందున జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లకు, ఆంగ్ల అధ్యాపకులకు జూమ్ మీటింగ్ ద్వారా పరీక్ష నిర్వహణకు సంబంధించిన సూచనలు, విషయ నిపుణులచే ఆంగ్ల భాషా నైపుణ్య పరీక్షకు సంబంధించి సలహాలు విస్తృతంగా తెలియజేశారు. డిఐఈఓ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు ఆధ్వర్యంలో ఈనెల 16న నిర్వహించే ఆంగ్ల పరీక్షకు గాను 10973 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఉదయం 9 గం.లకు ప్రారంభమయ్యే ఈ పరీక్షకు ప్రతి 50 మందికి ఒక బ్యాచ్ చొప్పున పరీక్ష నిర్వహించడానికి ప్రిన్సిపాళ్లు తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆంగ్ల పరీక్షలో కమ్యూనికేషన్ ఫంక్షన్, జస్ట్ ఎ మినట్, రోల్‌ప్లే, రికార్డుకు 4 మార్కుల చొప్పున 16 మార్కులు ముందస్తుగా నమోదు చేసుకొని సిద్ధంగా ఉండాలని, 4 మార్కులకు గాను పరీక్ష నిర్వహించి విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు పెంపొందించాలని సూచించారు. విద్యార్థుల్లో విన్న విషయాన్ని అర్థం చేసుకుని, ప్రశ్నలకు జవాబులు రాసే నైపుణ్యాన్ని పెంచడానికి ఈ పరీక్ష దోహదపడుతుందని అన్నారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలతో పాటు ఆంగ్ల భాషలో మాట్లాడడానికి విద్యార్థుల్లో ఉండే భయాన్ని దూరం చేయడానికి ఇంటర్ బోర్డు ఈ ప్రణాళికను రూపొందించిందని అన్నారు. బోర్డు నిబంధనల మేరకు ఈ సంవత్సరం నుండే ప్రారంభిస్తున్న ఈ కొత్త పరీక్షను సజావుగా నిర్వహించడానికి ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు కళాశాల స్థాయిలో తగు రీతిలో ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఈనెల 17న నైతిక విలువలు, 19న పర్యావరణ పరీక్షలను సైతంనిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జూమ్ మీటింగ్‌లో డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవిందర్, విషయ నిపుణులు వెంకటోరెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు సేవాభావంతో పని చేయాలి

● మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ ● భవిత సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్



దవాఖానను ప్రారంభిస్తున్న ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** వైద్యులు సేవాభావంతో పని చేయాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శెట్టి కాంప్లెక్స్ ప్రాంతంలో బుధవారం భవిత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు భగవంతునితో సమానమని వైద్యులు ఏ రోగినైనా బ్రతికించే ప్రయత్నం చేస్తారు తప్ప వారికి ఎలాంటి చెడు జరగాలని అనుకోరని అన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు సేవాభావంతో పేద ప్రజలకు సేవలందించేందుకు తమవంతు కృషి చేయాలని,పేదలకు సేవలందించేందుకు ఆసుపత్రి యాజమాన్యాలు, వైద్యులు, ఆసుపత్రుల్లో అప్పుడప్పుడు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అమర్, డాక్టర్లు వినోద్‌కుమార్, బాలు, అపర్ణ, కార్యక్రమ నిర్వాహకులు ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిస్తే అధిక లాభాలు : జిల్లా వ్యవసాయ అధికారి



వరిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

**రాజాపూర్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** రైతులు సరైన పద్ధతిలో జాగ్రత్తలు పాటిస్తే వరిలో అధిక లాభాలు పొందవచ్చని బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, మండల వ్యవసాయాధికారి నరెందర్ పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు దొండ్లపల్లిలో వరి పంటలు పరిశీలించి రైతులతో యాసంగి వరిలో ఉధృతమవుతున్న కాండం తొలిచే పురుగు యాజమాన్యం పద్ధతులపై రైతులకు వివరిస్తూ వరి పైరులో కాండం తొలిచే పురుగు ఉధృతి వల్ల అధికంగా నష్టపోవడం జరుగుతుందని ఈ యాసంగిలో నారుమడ పిలక దశల్లో కాండం తొలిచే పురుగు రెక్కల పురుగుల ఉధృతి అధికంగా ఉంటుందని నివారణకు పురుగు ఉధృతిని గమనించడానికి దీపపు ఎరను, సోలార్ దీపపు ఎర లేదా లింగార్షక బుట్టలను అమర్చుకొని రెక్కల పురుగులపై నిఘా పెట్టాలన్నారు. పిలక దశలో ఎకరాకు 3 లింగార్షక బుట్టలు పెట్టి అందులో వారానికి బుట్టకు 25,80 పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చేపట్టాలి. ఈ యాసంగిలో నారుమడ దశలో ఆశించే నష్టపరుస్తుంది. నారుమడిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేయాలి.ఒకవేళ నారుమడిలో వేయకపోతే 15 రోజుల వయసున్న పిలక దశలో ఉన్న వరి పైరులో ఈ యాసంగిలో తప్పకుండా ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్సోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కిలోలు 20,25 కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో వేయాలి. అలాగే మొగిపురుగు నివారణకు సిఫారసు చేయబడని ఇతర 10జి లేదా సేంద్రీయ గుళికలను యూరియాతో కలిపి వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతు గమనించాలన్నారు. గత రెండు సంవత్సరాల నుండి పురుగు ఉధృతి అధికంగా ఆశించి నష్టపరుస్తుంది. వరిపంట చిరుపొట్ట దశలో రెక్కల పురుగుల ఉధృతి గమనించనట్లయితే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం ఎస్‌పి 2 గ్రా (400 గ్రా/ ఎకరాకు) లేదా ఎకరాకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ. (60 మి.లీ./ ఎకరాకు) ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వారు రైతులకు సూచించారు.

## 150 మీటర్ల తిరంగా జెండాతో భారీ ర్యాలీ



**రాజాపూర్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో 150 మీటర్ల తిరంగా జెండాతో భారీ ర్యాలీ పుల్వామా ఉగ్రవాదుల దాడిలో వీర మరణం పొందిన సైనికులకు జోహార్లు అంటూ బుధవారం మండల కేంద్రంలో ఎబివిపి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఎబివిపి నాయకుల ఆధ్వర్యంలో 150 మీటర్ల పొడవు గల తిరంగా జెండాతో ర్యాలీ, మాజీ సైనికులు గీత్‌రెడ్డి, శ్రీను, రమేష్, గోపాల్, వివిధ పార్టీల నాయకులు విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పుల్వామాలో జరిగిన దాడిని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ సరిగ్గా ఐదు సంవత్సరాల క్రితం పుల్వామాలో పాకిస్తాన్ ఉగ్రవాదులు భారత్ సైనికులపై జరిగిన దాడి క్షమించరానిదని, యావత్ భారత్ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ రోజు యువత రక్తం మరిగిన రోజుభరత మాత వీరజవాన్లను పోగొట్టుకున్న రోజు దేశద్రోహులు జైషే మహమ్మద్‌సంస్థ 2019 సంవత్సరం జమ్మూ కాశ్మీర్‌లోని అవాంతిపురంలో భారతదేశ సైనికుల కాన్వాయ్‌పై సిఆర్పీఎఫ్ జవాన్లు పుల్వామా వెళుతున్నా 2500 ల మంది సైనికులలో భయంకరమైన బాంబుల దాడితో 40 మంది జవాన్లపై జరిగిన ఉగ్రదాడి క్షమించరానిదని, గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్నారు. అనంతరం రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షురాలు కావలి రామకృష్ణ, జిల్లా నాయకులునర్సింలు,ఎమ్మార్పీఎస్ ఆనంద్,కాకర్‌జాల్ యాదగిరి, గంగాధర్, ఉపాధ్యాయులబృందం, హెడ్‌కానిస్టేబుల్ ఆనంద్, రాంజీ, ఎబివిపి కార్యకర్తలు రాఘవేందర్, హన్మగళ్ల బాల్‌రాజ్, పవన్ ప్రభ, శివ, ప్రేమ్, విఘ్నేష్, సాయి, మణికంఠ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## చిన్నారులకు అక్షరాభ్యాసం



**రాజాపూర్,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్‌వాడి టీచర్లు చిన్నారులకు బుధవారం అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి సెంటర్ చిన్నారులకు సరస్వతి దేవి ఆలయంలో అంగన్‌వాడి టీచర్స్ అలివేలు, రేణుక, జయమ్మ, పకల బల్పం పట్టించి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. శివలీల చిన్నారులకు తనసొంత ఖర్చుతో పలకలు అందించడం జరిగింది. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్‌తోపాటు చిన్నారులతల్లులు హేమలత, అనిత, శివలీల, వరలక్ష్మి, ఆయమ్మలు బాలమ్మ, మంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామ దాడిలో అమరులైన వీరజవాన్లకు నివాళులు

**లింగాల,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** పుల్వామా డే సందర్భంగా లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో పుల్వామా దాడిలో అమరులైన వీరజవాన్లకు ఇంపాక్ట్ సంస్థ ఆధ్వ ర్యంలో నివాళులర్పించారు.బుధవారం విద్యార్థులకు ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో మీలో ఎవరు విజేత ప్రోగ్రామ్‌ను ఇంపాక్ట్ సంస్థ ప్రతినిధి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించి నగదు ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.శేఖర్,ఉపాధ్యాయులు అరవింద్, వెంకట రాజు,శంకరయ్య, విష్ణు,పిడి స్వరూప,చాంప్లి,సుందరయ్య, నిరంజన్, అస్రాఫ్, రహిమ,అహ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## నియామక పత్రాలు తీసుకునేందుకు బయలుదేరిన కానిస్టేబుళ్లు



పోలీసు కానిస్టేబుల్స్ బస్సులను జెండా ఊపి హైదరాబాద్‌కు పంపుతున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** జిల్లా నుండి పోలీసు కానిస్టేబుల్ గా ఎంపికైన వారికి రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు బస్సులను జెండా ఊపిజిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ప్రారంభించారు. బుధవారం ఉదయం సమీకృత కార్యాలయం ఆవరణలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసు కానిస్టేబుళ్లు బయలుదేరే రెండు బస్సులను అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి ప్రారంభించారు. గద్వాల జిల్లా నుండి పోలీసు శాఖ పరిధిలో 188 మంది పురుషులు, 34 మంది మహిళలు మొత్తం 222 మంది కానిస్టేబుల్‌గా ఎంపికైనారని, వీరందరికి హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తున్నారని తెలిపారు.జిల్లానుండి మొత్తం ఐదుప్రత్యేక బస్సుల్లో పోలీసు కానిస్టేబుల్ అందరిని హైదరాబాద్‌కి తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్. డిఎస్పి నరేందర్ రావు, ఐడిఎస్సి కార్పోరేషన్ రమేశ్‌బాబు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



బస్సుల్లో వెళ్తున్న కొత్తగా ఎంపికైన పోలీసులు

## విజేతలకు బహుమతులు అందజేత

**అయిజ ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా తిక్క వీరేశ్వర స్వామి ప్రీమియర్ లిగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి అధ్యక్షతన 13 రోజులుగా కొనసాగి బుధవారం ముగించబడింది. ఈ టోర్నమెంటులో మొదటి విజేతగా అజయ్ లెవెన్ టీం సాధించగా, రెండవ బహుమతి యూనిక్ స్పోర్ట్స్ టీమ్ వారు సాధించారు. వీరికి మొదటిబహుమతి 77777 రూపాయలతో పాటు కప్పును టీం సభ్యులకు మెడల్స్‌ను బహుకరించారు. రెండవ బహుమతి 55555 రూపాయలతో పాటు కప్పు టీం సభ్యులకు మెడల్స్‌ను బహుకరించారు. ఈ బహుమతులనుశాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ బహుమతి ప్రదాత మురారి సోమశేఖర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలాచారి, తనగల సీతారామిరెడ్డిల చేతుల మీదుగా బహుకరించారు.ఈ కార్యక్రమానికి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ నాయకులు హజరయ్యారు.

## నూతన ఎంపిడిఓగా సుధాకర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**చిన్నచింతకుంట,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** చిన్నచింతకుంట నూతన ఎంపిడిఓగా సుధాకర్‌రెడ్డి నియమితులయ్యారు. బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో పదవి బాధ్యతలను చేపట్టారు. ఈయన మద్దూరు మండలఎంపిడిఓగావిధులు నిర్వహిస్తూ బదిలీపై సిసి కుంట మండలానికి రావడం జరిగింది. గతంలో ఎంపిడిఓగా పని చేసినశ్రీనివాసరెడ్డి సిద్ధిపేట జిల్లాకు బదిలీపై వెళ్లారు.ఈసందర్భంగా నూతన ఎంపిడిఓ మాట్లాడుతూ మండల ప్రజల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## వైభవంగా శ్రీసరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట

**చిన్నచింతకుంట,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని లాల్‌కోట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీమాతా సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. బుధవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని యువకులు శ్రీసరస్వతిమాత విగ్రహ ప్రతిష్టను శాస్త్రోక్తంగానిర్వహించారు. సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట చేపట్టడంపై గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

